విలేకరులు కావలెను
ఆంధ్ర తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాలలో
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మండల
రిపోర్టర్, కంట్రిబ్యూటర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్, కావలెను
తెలుగు భాషపై అవగాహన, వార్తలు రాయగల సత్తా
ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
JBN NEWS 24/7
MOBILE : 8886090199, 9885211993,

అనంత ప్రభ
తెలుగు దిన పత్రిక



అనంతపురం
శ్రీ సత్యసాయి
5
శుక్రవారం 14 - 02 - 2025

# కాలం చెల్లిన మందులతో ఉరవకొండ రోగుల కష్టాలు


ఉరవకొండ, ఫిబ్రవరి 13 (అనంత ప్రభ)

అనంతపురం జిల్లా ఉరవకొండ ప్రభుత్వాసుపత్రిలో కాలం చెల్లిన మందులతో రోగులు, కష్టాలు ఎదుర్కోవాల్సి వస్తోంది. దగ్గు జలుబు జ్వరంతోచిదానంద అనే రోగి గురువారం ఆసుపత్రికి వెళ్ళాడు. వైద్యుడు పరీక్షించిన అనంతరం డాక్టర్ సిఫారసు మేరకు రోగి సిరప్ కోసం వెళ్లారు. సిబ్బంది సిరప్ ఇచ్చారు. అది తీసుకెళ్లి ఇంట్లో తన కుమారునికి చూపించి ఏ మోతాదులో వినియోగించుకోవాలని అడిగారు. చదువుకున్న తన కుమారుడు సిరప్ కాల పరిమితి ముగిసిందని వినియోగించవద్దని కోరారు. దీంతో బాధిత రోగి ఊపిరి పీల్చుకున్నారు.

– ఉరవకొండ నియోజకవర్గ కేంద్రంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రికి నిత్యం వందలాదిమంది బాధిత రోగులు, పేద, చదువు రాని వారందరూ వస్తుంటారు. కాలం చెల్లిన మందులు, మాత్రలు గమనించకుండా ఇస్తే ఆరోగి టపా కట్టాల్సిందే. వైద్యో నారాయణ హరి అంటారు. వైద్యుడు దేవునితో సమానమని. అయితే కొందరి వైద్యులు సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా రోగుల కష్టాలు వర్ణనాతీతం.

– ఓ మలేరియా యూని ట్ అధికారి ఇటీవల ఆసుపత్రిని తనిఖీ చేశారని పెద్ద పెద్ద బిల్డప్ పత్రికా ప్రకటనలు గుర్తిస్తుంటారు. మరి కాలం చెల్లిన సిరప్ మందుల గురించి అతనికి కనిపించదా అని రోగులు ప్రశ్నిస్తున్నారు? ప్రచార ఆర్భాట ప్రకటనలకే అతను పరిమితమయ్యాడని ప్రశ్నిస్తున్నారు. ఒక్క జ్వర పీడితుడు లేకుండా చూడాలని నిజాయితీ ప్రకటనలు గుప్పించిన మలేరియా యూనిట్ అధికారి చేతుల్లో మాత్రం పెద్ద బిళ్ళ అధికారిగా మారినట్లు రోగులు ధ్వజమెత్తారు.

– ఉరవకొండ ప్రాంతానికి చెందిన ఆరోగ్య వైద్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ కాలం చెల్లిన మందులపై చర్యలు తీసుకోవాలి. యుద్ధ ప్రాతిపదికన అత్యవసర మందుల సరఫరాలు చేయించాలి. పట్టణంలో కొన్ని మందుల షాపులలో నిషేధిత మందులు సైతం అమ్ముతున్నారని ఆరోపణలు ఉన్నాయి. మందుల షాపులో యజమానులు లైసెన్సులు ఒకరి పేరిట, అమ్మకాలు మరొకరి పేరిట చేస్తున్నారు. నిరక్షర రోగులకు మాత్రం




అడిగిన మందులు ఇవ్వకుండా తమ వద్ద ఉన్న మందులను అన్ని సొమ్ము చేసుకుంటున్నారు.

– విద్యా వైద్యం ప్రజలకు రెండు కళ్ళు. ఉరవకొండలో 50 పడకల ఆసుపత్రి ఉన్న వైద్యుల, సిబ్బంది కొరత వెంటాడుతోంది. నియోజకవర్గ కేంద్రానికి నిత్యం వందలాదిమంది పేద నిరక్షరా జ్వర పీడుతులు వస్తుంటారు. మెరుగైన వైద్య సేవలు అందించాలని అలాగే అత్యవసర మందులు అందుబాటులో ఉంచాలని ప్రజలు రోగులు కోరుతున్నారు

# అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ అడ్మిషన్లు ప్రారంభించాలి



ఉరవకొండ, ఫిబ్రవరి 13 (అనంత ప్రభ)

ఆంధ్రప్రదేశ్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో అడ్మిషన్లు ప్రారంభించాలని అక్కడ పనిచేస్తున్న సిబ్బందికి గత కొన్ని నెలలుగా జీతాలు పెండింగ్లో ఉన్నాయి తక్షణమే అవి విడుదల చేయాలని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నీలం రాజశేఖర్ రెడ్డి భవనం నందు పత్రికా విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ అనంతపురం జిల్లా ప్రధాన కార్యదర్శి కుల్లాయిస్వామి మాట్లాడుతూ పేద విద్యార్థులకు ఉన్నత చదువులు చదువులు నేలపాలుచేస్తున్నా ఉమ్మడి రాష్ట్ర ప్రభుత్వం. రాష్ట్రం ఉమ్మడిగా విడిపోయి పది సంవత్సరాలు జున్ 2024 పూర్తి అయినది.తెలంగాణ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ కి ఓపెన్ అడ్మిషన్స్ నిలుపుదళ చేశారు,ఏపీకి మాకు సంబంధము లేదు ఏమైన ఉంటే ప్రభుత్వం పై ఒత్తిడి చెయ్యండని విద్యార్థులకు తెలంగాణ ప్రభుత్వం తెలియజేసింది..అంధ్రప్రదేశ్ లో 1982లో ఉన్నత విద్యకొరకు ఎన్టీఆర్ గారు హైదరాబాదులో ఏర్పాటు చేసి ఎంతో మంది పేద విద్యార్థులు రెగ్యులర్ గా కాలేజ్ కి వెళ్లలేక ఇంటి దగ్గరే ఉండీ చదువుకొని గొప్ప,గొప్ప ఉద్యోగులు సాధించి ప్రయోజకులుగా అయ్యారు..కాని మనకు రాష్ట్రం మొత్తం విడిపోయాక యూనివర్సిటీ ఆర్టికల్ శెడ్యూల్ 10 ప్రకారం అంబేద్కకర్ ఓపెన్ యూనివర్సిటీ ,ఆంధ్ర తెలుగు యూనివర్సిటీ రెండు తెలంగాణలో ఉండిపోవడం జరిగింది..ఇప్పుడు మన విద్యార్థులు అజ్ఞాత వాసంలో ఉన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ అడ్మిషన్లను ప్రారంభించాలని డిమాండ్ చేశారు దీనివల్ల పేద మధ్య తరగతి విద్యార్థులకు మంచి చేకూరే అవకాశం ఉందన్నారు.. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ కి చెందిన ఏపీలో పనిచేస్తున్న ఉద్యోగాల జీతాలు బిల్లులను పంపించేందుకు వర్సిటీ నిరాకరించిందని తెలిపారు దీంతో ఏపీలో పనిచేసే ఉద్యోగులు నెలల తరబడి జీతాలు రాకపోయినాయని పేర్కొన్నారు.. ప్రతినెల ఏపీలో పని చేసే ఉద్యోగులకు దాదాపు 26 లక్షల బిల్లులు ఏపీ ఉన్నత విద్యాశాఖ ఓపెన్ విశ్వవిద్యాలయానికి పంపిస్తుంది అక్కడ ఆమోదం పొందిన తర్వాత ఏపీ ప్రభుత్వమే జీతాలు చెల్లిస్తుంది కానీ జనవరి నెల నుండి జీతాల బిల్లులు పంపించగా దీనికి ఆమోదం తెలపడం లేదు.. యూనివర్సిటీ నిబంధనలు ప్రకారమే ఇక్కడ పనిచేస్తున్న ఉద్యోగస్తులు జీతాల ఇంక్రుమెంట్లు డిఏలు చెల్లిస్తూ వచ్చారు... రాష్ట్రం విడిపోయి 10 సంవత్సరాల పైబడి ఉన్నా కూడా ఇంతవరకు ఆంధ్రప్రదేశ్లో ఓపెన్ యూనివర్సిటీ ఏర్పాటు చేయకపోవడం బాధాకరమన్నారు తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి పెండింగ్లో ఉన్న ఉద్యోగస్తులకు జీతాలు బిల్లులు చెల్లించాలని అదేవిధంగా అడ్మిషన్లను ప్రారంభించాలని డిమాండ్ చేశారు.. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నగర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మంజునాథ్ ఉమామహేష్ కోశాధికారి నాని నాయకులు సమీర్ తారక్ తరుణ్ యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు

# సేవాలాల్ ఇరుముడితో రూపా నాయక్ తండా భక్తులు






ఉరవకొండ, ఫిబ్రవరి 13 (అనంత ప్రభ)

బంజారాల ఆరాధ్య దైవం సద్గురు సేవాలాల్ మహారాజ్ జయంతి ఫిబ్రవరి 15న జాతీయ సెలవు దినముగా ప్రకటించాలని సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాల కమిటీ కన్వీనర్ ఎస్.కె సుబ్రహ్మణ్యం నాయక్ డిమాండ్ చేశారు.

గురువారం వజ్రకరూరు మండలం రూపా నాయక్ తండా నందు గురునానక్ సామాసం మహారాజ్ ఆలయములో ఇరుముడి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా వజ్రకరూర్ పశుసంవర్ధక శాఖ వైద్యాధికారి వి రామ్మూర్తి నాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా భక్తులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ సమాజంలో అశాంతి అధర్మం నెలకొని ఉన్న తరుణంలో సేవాలాల్ తన ధర్మ బోధనల ద్వారా బంజారా జాతిని జాగృతపరిచారని బంజారా లు ఐకమత్యంతో మెలిగి విద్యావంతులై సేవాలాల్ బోధనలను నేటి సమాజానికి తెలియపరుస్తూ విస్తృతంగా ప్రచారం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు సేవాలాల్ మహారాజ్ తన కాలజ్ఞాన తత్వంలో అనేక విషయాలు బోధించారని మత్తుకు మాంసానికి దూరంగా ఉంటూ నాగరికంగా జీవించాలని పేర్కొన్నారు ప్రభుత్వం సేవాలాల్ జయంతి ఉత్సవాలకు కర్ణాటక తెలంగాణ త-రహాలో రెండు కోట్లు విడుదల చేసి బంజారాల అభివృద్ధికి తండా డెవలప్మెంట్ సొసైటీని ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని డిమాండ్ చేశారు ఈ సందర్భంగా సమాజ సంరక్షణకు పాడి పంటలు సమృద్ధిగా ఉండాలని జీవరాశు లన్నిటి పైన కృపా కటాక్షం ఉండేలాగా భగవంతుని ప్రార్థించారు ఈ కార్యక్రమంలో బంజారా సంఘం ప్రతినిధులు ఎస్.కె దాసు నాయక్ బంజారా గిరిజన సమైక్య ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్ సామా నాయక్ నంగ రేర్ నాయక్ డావో ఉమాపతి నాయక్ కార్బరి ఉదా నాయక్ నంగార్జీ కె సోమ్లా నాయక్ ఏరియా కె టాక్రియా నాయక్ రమావత్ దేవుల నాయక్ రమావత్ లక్క నాయక్ ఎస్ ఎర్రి స్వామి నాయక్ ఆర్ తొలిచా నాయక్ నాగరాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు సేవాలాల్ భక్తులు ఇరుముడితో రూపా నాయక్ తండా నుంచి పాదయాత్రతో సేవా గడుకు బయలుదేరారు ప్రజలు భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి బంజారా సాంప్రదాయ రీతిలో నగర మ్రోగించి డాల్ తల్వార్ తిప్పుతూ ఘనంగా సాగనంపారు ఈ సందర్భంగా గ్రామములో అన్న సేవ కార్యక్రమం నిర్వహించారు

# ఎస్ఆర్ఐటి లో సమాచార హక్కు చట్టంపై అవగాహనా కార్యక్రమం



అనంతపురం, ఫిబ్రవరి 13 (అనంత ప్రభ)

అనంతపురం జిల్లా బుక్కరాయసముద్రం మండలం రోటరీ పురం గ్రామం ఎస్ఆర్ఐటి లో సమాచార హక్కు చట్టంపై అవగాహనా కార్యక్రమం నిర్వహించబడింది, దీని ఉద్దేశ్యం విద్యార్థులకు పరిపాలనలో పారదర్శకత మరియు బాధ్యతాయుతమైనత్మ గురించి అవగాహన కల్పించడం. ఈ కార్యక్రమాన్ని సమాచార హక్కు పరిరక్షణ సంఘం నిర్వహించగా, ఆ సంఘం అధ్యక్షుడు శ్రీ హెనున్నూరప్ప మరియు ఉపాధ్యక్షుడు శ్రీ కోటేగంటి నబీ రసూల్ ఈ సమావేశానికి నాయకత్వం వహించారు. ప్రముఖ వక్తలు డా. రామ లింగయ్య మరియు శ్రీ హుస్సేన్ పీరా, ఆర్టిఐ చట్టం మరియు మంచి పరిపాలనకు దాని ఉపయోగాల గురించి విలువైన సమాచారాన్ని అందించారు.

ఈ కార్యక్రమానికి ఎస్ఆర్ఐటి ప్రిన్సిపల్ డా. బాలకృష్ణ మరియు ఐక్యుఎసి డైరెక్టర్ డా. సాయి చైతన్య కిశోర్ హాజరై, విద్యార్థులు ఆర్టిఐ చట్టాన్ని సమర్థవంతంగా ఉపయోగించుకోవడానికి అవగాహన మరియు చురుకైన పాల్గొనడం ఎంత ముఖ్యమో వివరించారు. వక్తలు విద్యార్థులను అప్రమత్తంగా ఉండి, పారదర్శకత మరియు బాధ్యతాయుతమైన సమాజం కోసం తమ సమాచార హక్కును వినియోగించుకోవాలని ప్రోత్సహించారు.

ఈ సెషన్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని, చురుకైన చర్చల ద్వారా ఆర్టిఐ చట్టం ప్రజాస్వామ్యం మీద చూపే ప్రభావాన్ని లోతుగా అర్థం చేసుకున్నారు. ఈ కార్యక్రమం ఓటు ఆఫ్ థ్యాంక్స్తో ముగించబడింది, సమాచార హక్కు పరిరక్షణ సంఘం మరియు ఎస్ఆర్ఐటి నిర్వహణ ఈ విశేషమైన సెషన్ను నిర్వహించినందుకు అభినందనలందుకున్నారు.

# ధర్మవరం నియోజకవర్గం బత్తలపల్లి మండలంలో సిమెంట్ రోడ్ల ప్రారంభించిన మంత్రి సత్య కుమార్ యాదవ్

బత్తలపల్లి, ఫిబ్రవరి 13 (అనంత ప్రభ)

ధర్మవరం నియోజకవర్గం బత్తలపల్లి మండలం డి.చెర్లోపల్లి గ్రామంలో కొత్తగా నిర్మించిన సిమెంట్ రోడ్లను మరియు పత్యపురాం గ్రామంలో కొత్తగా సిమెంట్ రోడ్లను వేటకు శంకుస్థాపన చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖా మంత్రివర్యులు శ్రీ సత్య కుమార్ యాదవ్ గారు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడిన మంత్రి సత్య కుమార్ యాదవ్, ప్రభుత్వం గ్రామాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టి, నేటి ఈ సిమెంట్ రోడ్ల నిర్మాణం వలన, గ్రామ-స్థులకు మంచి రోడ్డు మార్గం, సులభమైన రవాణా సౌకర్యం లభించి, వారి జీవితాలు మరింత సౌకర్యవంతంగా మా-రుతాయి, అలాగే వచ్చే రోజుల్లో ఇలాంటి మరిన్ని అభివృద్ధి పనులు కొనసాగిస్తాం అని చెప్పారు. ఈ కార్యక్రమంలో మంత్రి కార్యాలయ సిబ్బంది, ఆర్డీవో మహేష్, బత్తలపల్లి ఎంపీడీవో, ధర్మవరం పట్టణ అధ్యక్షులు, డి చెర్లోపల్లి నారాయణస్వామి, డోల రాజారెడ్డి,రూరల్ అధ్యక్షులు



గోట్లురు చంద్ర,తాడిమర్రి మండల అధ్యక్షుడు దేవర రాము, బత్తలపల్లి అధ్యక్షుడు ఆకులేటి భాస్కర, బిజెపి నాయకురాలు లీలావతి, జింక రామాంజనేయులు, బోయ పెద్దలింగమయ్య బ్రదర్స్, బిజెపి నాయకులు కృష్ణాపురం జమీర్ అహ్మద్,అంగజల రాజు, బిజెపి మహిళా నాయకురాలు, మరియు బిజెపి సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# సిపిఎంఎల్, న్యూ డెమోక్రసీ రెండు పార్టీలు విలీనం

కూడేరు, ఫిబ్రవరి 13 (అనంత ప్రభ)

కూడేరు మండలం స్థానిక మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో నందు గురువారం రోజున సిపిఎంఎల్, న్యూ డెమోక్రసీ రెండు పార్టీలు ఒకటిగా విలీనమైతున్నటువంటి సందర్భంగా మరిన్ని విప్లవ సంస్థలన్నీ కూడా ఏకం కావాలని ఆనాడు తరిమెల నాగిరెడ్డి చెప్పినట్లుగా విప్లవ పార్టీలన్నీ ఏకం కావాల్సిన అవసరం ఎంతైనా ఉందని విప్లవ గ్రూపులో ఏకమైతేనే పెట్టుబడిదారి రాజ్యాన్ని తరిమికొట్టవచ్చు తిరిగి సమాజ మార్పు తేవచ్చు అలాగే ప్రజల రాజ్యాన్ని కూడా స్థాపించవచ్చు అని చెప్పి ఆనాడు తరిమిన నాగిరెడ్డి గారు చెప్పడం జరిగింది అదే ఆశయంతో ఇవాళ విప్లవ గ్రూపులన్నీ కూడా ఒకటిగా ఈ విలీనం చేయడం జరుగుతుంది. ఈ సందర్భంగా రెండు సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీలో ఫిబ్రవరి 23 వ తారీఖున విజయవాడలో విలీనం అవుతున్నాయి.ఈ సందర్భంగా కూడేరు మండల కేంద్రంలో అఖిలభారత రైతుకునే సంఘం ఆధ్వర్యంలో గోడ పోస్టర్లను రిలీజ్ చేయడం జరిగింది.



ఈ కార్యక్రమంలో కామ్రేడ్ ఏసురత్నం, కార్మిక సంఘాల సమైక్య ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షుడు కామ్రేడ్ ఏ. రాయుడు, అఖిల భారత కుల సంఘం జిల్లా కోశాధికారి కామ్రేడ్స్ సంజప్ప, కూడేరు మండల అధ్యక్షులు కామ్రేడ్ ఈశ్వరయ్య, కామ్రేడ్ పార్థసారథి సిండికేట్ నగర్ కమిటీ కామెడి సంగప్ప, ఎం రామాంజి, అంతరంగంగా టి ఆది, పి .చౌడప్ప, బి. సుబ్బరాయుడు, జే. ఓబులేసు, తదితరులు పాల్గొనడం జరిగింది.

# సేవాఘడ్ సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 286 వ జయంతి వేడుకలలో పటిష్ట చర్యలు చేపట్టండి

అనంతపురం, ఫిబ్రవరి 13 (అనంత ప్రభ)

గుత్తి మండలం సేవాఘడ్ సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 286 వ జయంతి వేడుకలలో పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ ఆదేశించారు. ఈనెల 15 వ తేదీన జయంతి వేడుకలు నిర్వహిస్తున్న నేపథ్యంలో ఆయన ఈరోజు సేవాఘడ్ ను సందర్శించి అక్కడి ఏర్పాట్లు, బందోబస్తును సమీక్షించారు. ఈ వేడుకలకు వివిధ రాష్ట్రాల నుండీ భారీగా ప్రజలు మరియు ప్రముఖులు విచ్చేస్తున్న నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా బందోబస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లా ఎస్పీ గారి వెంట గుంతకల్లు



డీఎస్పీ శ్రీనివాస్, సి.ఐ లు వెంకటేశ్వర్లు, చిన్నగౌస్, రాజు, మస్తాన్, ఎస్సైలు సురేష్ బాబు, రాఘవేంద్రప్పలు ఉన్నారు.

AP 4PG 14 02 2025 friday qxp_Layout 1 13-02-2025 09:52 PM Page 2



## రైతులకు 9 గంటల ఉచిత కరెంట్ లో ఇవ్వడానికి సిద్ధం



కూడేరు, ఫిబ్రవరి 13 (అనంత ప్రభ)
కూడేరు మండలం స్థానిక మండల కేంద్రంలోని విద్యుత్ కార్యాలయం నందు గురువారం రోజు జిల్లా ట్రాన్స్కో ఈ ఈ జెవి. రమేష్ మండల కేంద్రంలోని విద్యుత్ సబ్స్టేషన్ సందర్శించారు. జిల్లా విద్యుత్ అధికారి జెవి. రమేష్ మాట్లాడుతు లో విద్యుత్ సబ్స్టేషన్ లోని వోల్టేజ్ సమస్య తలెత్తకుండా చూసుకోవాలని 33 కే వి లైన్ లోడ్ తగ్గించుకోవాలని ప్రతి గ్రామానికి 3 ఫేస్ వ్యవసాయ విద్యుత్ అందించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని విద్యుత్ కార్యాలయంలో పవర్ మెయింటెనెన్స్ రికార్డులను జాగ్రత్తగా నిర్వహించాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో జిల్లా విద్యుత్ ఈ ఈ జెవి రమేష్, సుధీర్, డి ఈ రఘు, ఏఈ గౌస్ మొయినుద్దీన్, లైన్ ఇన్స్పెక్టర్ నాగరాజు, శేఖర్ ఇతర అధికారులు పాల్గొన్నారు

## స్వీయ రక్షణ పై శిక్షణ - గుడ్ బాయ్ టచ్ లపై అవగాహన.



ఉరవకొండ, ఫిబ్రవరి 13 (అనంత ప్రభ)
అనంతపురం జిల్లా విడపనకల్లు మండలం పాల్తూరు జిల్లా పరిషత్ హై స్కూల్ లో గురువారం ఆడపిల్లలకు స్వీయ రక్షణ పై ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రధానోపాధ్యాయురాలు సర్వమంగళమ్మ అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా ఉరవకొండ ప్రాజెక్ట్ ఆఫీసర్ శ్రీదేవి పాల్గొని దిశా నిర్దేశం చేశారు. మహిళలు విద్యార్థులు లైంగిక వేధింపులకు, దాడులకు గురి కాకుండా అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని వక్తలు కోరారు. ఆపత్కాలంలో 100 పోలీసులకు ఫిర్యాదు చేయొచ్చు అన్నారు. ఆపద సమయంలో ఏర్పిన్నులతో గుచ్చాలన్నారు, గోళ్ళతో రక్కడం కొరకడం చేసి తమ్ము తాము రక్షించుకోవాలన్నారు. ఎదిగిన పిల్లలను కొందరు తాకటం చేస్తున్నారని ఆరోపించారు. వాటిని వారించాలన్నారు. అసభ్యంగా ప్రవర్తించిన వారి గురించి అందుబాటులో ఉన్న తల్లిదండ్రులకు స్నేహితులకు గురువులకు సహచరులకు ఫిర్యాదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్లమ్మ సూపర్వైజర్ విజయ కుమారి ఐసిడిఎస్ వర్కర్ దుర్గా తదితరులు పాల్గొన్నారు.

## ఉరవకొండ పట్టణ వైఎస్సార్ కాంగ్రెసు పార్టీ పునరుద్ధరణ



ఉరవకొండ, ఫిబ్రవరి 13 (అనంత ప్రభ)
వైసీపీ పార్టీ ఉరవకొండ పట్టణ కమిటీని ఆ పార్టీ నేతలు పునరుద్ధరించారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశానుసారం మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్ రెడ్డి పునరుద్ధరించారు.
ఈ క్రమంలో అధ్యక్షులుగా ఏడికి ప్రసాద్, ఉపాధ్యక్షులుగా పచ్చి రవి, వేమన్నలను నియమించారు. అలాగే ప్రధాన కార్యదర్శులుగా అంగదాల అంజినీ, వసుకేర మల్లికార్జున ను నియమించారు. ప్రధాన కార్యదర్శిగా కరూర్ వెంకటేష్ ను, వార్డ్ మెంబర్ శర్మస్ నియమించారు. మిగతా వారిని కమిటీ సభ్యులుగా నియమించినట్లు వశికేరి మల్లికార్జున తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి.

1. అధ్యక్షులు-ఈడిగ ప్రసాద్
2. ఉపాధ్యక్షులు-పచ్చి రవి
3. ఉపాధ్యక్షులు-వేమన్న
4. ప్రధాన కార్యదర్శి-అంగదాలంజి
5. ప్రధాన కార్యదర్శి -వశికేరి మల్లికార్జున
6. ప్రధాన కార్యదర్శి -కరూర్ వెంకటేష్
7. ప్రధాన కార్యదర్శి-శర్మాస్ వార్డ్ నెంబర్
8. కార్యదర్శి-శ్రీనివాసులు
9. కార్యదర్శి-ఎరుకల శేఖర్
10. కార్యదర్శి-రేణుకమ్మ
11. కార్యదర్శి-జోగి భీమన్న
12. కార్యదర్శి-రాము
13. కార్యవర్గ సభ్యులు -నాగరాజు
14. కార్యవర్గ సభ్యులు -కొత్తపల్లి చంద్రశేఖర్
15. కార్యవర్గ సభ్యులు-బీరే శివ
16. కార్యవర్గ సభ్యులు -సోమశేఖర్ పద్మశీల
17. కార్యవర్గ సభ్యులు -చిన బీమా
18. కార్యవర్గ సభ్యులు- కూమటి రామాంజనేయులు
19. కార్యవర్గ సభ్యులు - జయరాం
20. కార్యవర్గ సభ్యులు - మాల రాముని నియమించినట్లు వశికేరి మల్లికార్జున తెలిపారు

## వాహన తనిఖీలు నిర్వహించిన ఎస్ఐ విజయ్ కుమార్



శింగనమల, ఫిబ్రవరి 13 (అనంత ప్రభ)
శింగనమల మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఎదుట సింగనమల ఎస్ఐ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో వాహన తనిఖీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ చిదంబరయ్య, కానిస్టేబుల్ ధను మరియు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇప్పేరు చెరువు తూము ద్వారా నాగిరెడ్డిపల్లికి నీరు విడుదల



కూడేరు, ఫిబ్రవరి 13 (అనంత ప్రభ)
కూడేరు మండలం స్థానిక మండల ఇప్పేరు గ్రామపంచాయతీ పరిధిలోని పి.నాగిరెడ్డిపల్లి గ్రామమునకు, ఇప్పేరు చెరువు నుండి తూము ద్వారా పి. నాగిరెడ్డిపల్లి గ్రామ రైతులు కోరిక మేరకు మంత్రి పయ్యావుల కేశవ్ ఆదేశాలతో జిల్లా తెదేపా నాయకుల సూచన మేరకు ఇప్పేరు చెరువు నుండి నీరును విడుదల చేశారు, ఈ సందర్భంగా నాగిరెడ్డిపల్లి రైతులు ప్రజలు మాట్లాడుతూ ఎప్పుడో తాతలు నాటి కాలము నాడు చెరువు నుండి నాగిరెడ్డిపల్లికి నీరు వచ్చేవని, చెరువు నుండి నీరు వస్తే బోరు బాయిలు సతమవుతాయని, పశువులు గొర్రెలకు త్రాగునీరు పుష్కలంగా ఉంటుందని, అలాగే నాగిరెడ్డిపల్లి గ్రామంలో ప్రజలకు తాగునీటి సమస్య కూడా తగ్గుతుందని వారు విలేకరులకు తెలియజేశారు, కొన్ని సంవత్సరాల తర్వాత ఇప్పేరు చెరువు నుండి నాగిరెడ్డిపల్లి కి నీరు విడుదల చేసిన ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ కు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేస్తూ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, రైతులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రోడ్లన్నీ వేస్తూ ఉన్నారు కానీ సింగంపల్లి రోడ్డు, మర్చిపోయారు



ఆత్మకూరు, ఫిబ్రవరి 13 (అనంత ప్రభ)
ఆత్మకూరు మండలం స్థానిక మండల పరిధిలోని సింగంపల్లి గ్రామం నుండి కూడేరు వరకు రోడ్డు గుంతలు గుంతలు పడి కంకర తేలి అధ్వానంగా తయారైన కూడా ఏ నియోజకవర్గ రాజకీయ నాయకులు అసలు పట్టించుకోవడం లేదని స్థానికుల వాపోయారు. సింగంపల్లి నుండి ఆత్మకూరు కు ప్రయాణించాలన్నా , లేదా సింగంపల్లి రోడ్డు నుండి కూడేరు కు ప్రయాణించాలన్నా , రోడ్డు గుంతలపడి కంకర తేలడంతో వాహనదారుల రాకపోకలకు ఇబ్బందిగా మారింది. సింగంపల్లి స్థానికులు ఆరోగ్యరీత్యా, గర్భిణీలు అత్యవసర పరిస్థితిలో ఆసుపత్రులకు వెళ్ళాలన్నా రోడ్డు గుంతలు గుంతల పడి కంకర తేలడంతో ఆసుపత్రికి చేరుకొని లోపే ప్రాణాలకే ప్రమాదం జరిగే అవకాశం ఉంది. రెండు నియోజకవర్గాల్లో కలుపుతూ ఉన్నటువంటి సింగంపల్లి రోడ్డు దుస్థితి మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉంది. అటు ఆత్మకూరు నియోజకవర్గం , ఇటు ఉరవకొండ నియోజకవర్గం రెండు నియోజకవర్గాల ప్రజా ప్రతినిధులు మాత్రం పట్టీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆవేదన చెందారు. సింగంపల్లి నుండి ఆత్మకూరు వెళ్లాలన్నా , సింగంపల్లి నుండి కూడేరుకు వెళ్లాలన్న రోడ్డు కంకర తేలిపోవడంతో ద్విచక్ర వాహనాల గాని, వాహనాల గాని ఎక్కడికి క్రిందికి పడిపోతాయో అని ప్రాణాలు ఆడి చేతిలో పెట్టుకొని ప్రయాణించాల్సి వస్తుందని స్థానిక ప్రజలు వాపోయారు.ఎన్నో ఏళ్ల నుండి ఈ రోడ్డు వేయకపోవడంతో సింగంపల్లి గ్రామం అసలు ఏ నియోజకవర్గానికి వస్తుందో కూడా స్థానికులకు పూర్తిగా అర్థం కాని పరిస్థితి ఏర్పడింది.

## నకిలీ ఖాతాలు, నకలి రుణాల సృష్టికర్తలు ముగ్గురు అరెస్ట్ -ఆడిటింగ్ లో అవకతవకలు రూ56,62,940/లు వెల్లడి



ఉరవకొండ, ఫిబ్రవరి 13 (అనంత ప్రభ)
ఉరవకొండ పట్టణంలో కనకదుర్గ ఫైనాన్స్ నిర్వహిస్తున్నారు. ఈ ఫైనాన్స్ లో గోల్డ్ లోన్స్ మంజూరు చేస్తున్నారు. ముగ్గురు సిబ్బంది నకలి ఖాతాలు, నకిలీ బంగార రుణాలు మంజూరు చేశారు. కంపెనీవారు ఆడిటింగ్ చేశారు. ఆడిటింగ్ లో నకిలీ ఖాతాలు, నకిలీ బంగారు రుణాలు మంజూరు చేసినట్లు ఆడిటర్లు వెల్లడించారు. ఐదు మంది బాధిత లబ్ధిదారులు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు పై స్పందించిన అర్బన్ సర్కిల్ అధికారి బాధ్యులైన ముగ్గురు నల్ల ప్రశాంత్ కుమార్, చాకలి వెంకటేష్, సాయి గారి రామాంజనేయులు పై వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. ముగ్గురు నిందితులపై భారతీయ న్యాయ సంహిత లోని 316(2),316(4)316(5)318(4) 3(5)61(2) సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. సర్కిల్ అధికారి మం-ూనంది సమగ్ర విచారణ జరిపారు. దీంతో గురువారం ఆయన తన సిబ్బందితో వెళ్లి పల్లా ప్రశాంత్ కుమార్, చాకలి వెంకటేష్, సాయి గారి రామాంజనేయులు అరెస్టు చేసి స్థానిక మెజిస్ట్రేట్ ఎదుట హాజరు పరిచారు. దీంతో నిందితులను మెజిస్ట్రేట్ రెండు వారాల రిమాండ్ కు తరలించారు.

## రాయం పల్లిలో వడదెబ్బ పై అవగాహన కార్యక్రమం



ఉరవకొండ, ఫిబ్రవరి 13 (అనంత ప్రభ)
గురువారం కొన్ని దిన పత్రికలలో రాయం పల్లికి చెందిన రాం మోహన్ రెడ్డి వడదెబ్బతో మృతి చెందినట్లు వచ్చిన వార్తకు స్పందించిన రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డా. వెంకటేష్ నాయక్ సిబ్బందితో కలసి రాయం పల్లికి వెళ్లి మృతుడి వివరాలు సేకరించారు. మృతుడి కుటుంబ సభ్యులు వివరణ వలన అతడు గుండె పోటుతో మరణనించినట్టు ప్రాథమిక అంచనాకు వచ్చి పై అధికారులకు నివేదించారు. అనంతరం గ్రామంలో హెల్త్ ఎడ్యుటర్ ఎస్ ఎం డి. షఫీ తో కలసి సమావేశం వేర్పాటు చేసి వడదెబ్బ పై అవగాహన కల్పించారు. వారు మాట్లాడుతూ వేసవి తీవ్రత పెరుగుతున్న దృశ్య ఉదయం 10 గంటల నుండి సాయంత్ర 4 గంటల వరకు బయట ఎండలో తిరగ రాదని ఎక్కడికైనా వెళ్లేటప్పుడు వెంట నీరు తీసుకెళ్లలని ,నల్లటి దుస్తులు ధరించరాదని, కాలికి చెప్పులు, తలకు టోపి లేదా తలపాగా ధరించి బయటకు వెళ్లాలని చెప్పారు ఎవ్వరైనా ఎక్కువ సమయం ఎండలో పనిచేస్తే తలనొప్పి, తలతిరగడం నీరసం జ్వరం నాలుక ఎండిపోవడం స్పృహకోల్పోవడం లాంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే ఆసుపత్రికి తరలించాలని సూచించారు. అనంతరం వారందరికీ వడదెబ్బ కు సంబంధించిన కరపత్రాలు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ శేఖర్ హెల్త్ అసిస్టెంట్ నిమ్మల వెంకటేష్, సి హెచ్ ఓ రూప ఏఎన్ఎం సలీమా ఆశాలు పాల్గొన్నారు

## ద్విచక్ర వాహనంపై కుక్కల దాడి కింద పడిన వ్యక్తికి తీవ్ర గాయాలు



ఉరవకొండ, ఫిబ్రవరి 13 (అనంత ప్రభ)
అనంతపురం జిల్లా ఉరవకొండ నియోజకవర్గం ఉరవకొండ మండలం అమిద్యాల గ్రామంలో బైక్పై వెళ్తున్న వ్యక్తిని కుక్కలు దాడి చేయడంతో క్షతగాత్రులకు తీవ్ర గాయాలు ఎడమ చేయి ఎముక విరిగినది. ఉరవకొండ మండలం రాకెట్ల గ్రామానికి చెందిన కుళాయి పెట్రోలు తేవడానికి రాకెట్ల నుండి ఆమిద్యాల హెచ్ పి పెట్రోల్ పంపు దగ్గరకు బయలుదేరి వస్తుండగా ప్రధాన రహదారి మధ్య బస్టాండ్ దగ్గర కుక్కలు ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనంపై విరుచుకుపడ్డాయి ద్విచక్ర వాహనం నడుపుతున్న పుల్లాయి అదుపుతప్పి కింద పడడంతో తన ఎడమ చేయి ఎముక విరిగినది హుటాహుటిన అక్కడున్న స్థానికులు 108 కు సమాచారం అందించారు హుటా హుటిన విడపనకల్ నుండి అంబులెన్స్ ఆమిదాలకు చేరుకొని క్షతగాత్రులను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు ఆమిద్యాల గ్రామానికి చెందిన స్థానికలు క్షతగాత్రాన్ని అంబులెన్స్ లో ఎంతో బాధ్యతతో ఎక్కించి ధైర్యాన్ని నింపారు వారికి క్షతగాత్రుని కుటుంబీకులు ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారునిత్యం ఇలాంటి ప్రమాదాలు కుక్కల నుంచి జరుగుతున్న అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారు మొన్న ప్రభుత్వ వెటర్నరీ ఆసుపత్రిలో పనిచేస్తున్న వ్యక్తి అలానే కుక్కల దాడిలో కిందపడి ముఖంపై గాయాలు అయ్యాయి స్థానికులు అధికారులకు విన్నవించుకున్న ఫలితం లేకుండా పోయింది నిత్యం ప్రమాదాలు జరుగుతున్న స్థలాన్ని గుర్తించి స్పీడ్ బేకర్ ఏర్పాటు చేసి ప్రమాదాలను అరికట్టాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు

## అంగవైకల్య నివారణ వైద్య శిబిరం



కూడేరు, ఫిబ్రవరి 13 (అనంత ప్రభ)
కూడేరు మండలం స్థానిక మండల పరిధిలోని గురువారం రోజున గొటుకూరు లోనే అంగవైకల్యం నివారణ మరియు వైద్యశిబిరాన్ని నిర్వహించారు. అంగవైకల్యంతో వున్న వారికీ ప్రతి రోజు కాళు ౹మరియు చేతులను అరగంట నీటిలో ఉంచి శుభ్రము చేసుకోవాలి అదేవిదంగా కాళ్లకు చెప్పులు ధరించాలి వేడి వస్తువులు ముట్టురాదు, ప్రతిరోజూ ఆయిల్ మసాజ్ చేయాలి అదేవిదంగా బాద్యులకు ఉచితంగా మందులు బ్యాండేజు,కాటన్, పూత మందు ఇవ్వడం జరిగినది ఈకార్యక్రమానికి జిల్లా లెప్రసీ వైద్యదికారి శ్రీ డాక్టర్ గంగాధరరెడ్డి ,మరియు పారామెడికల్ ఆఫీసర్ నాగన్న,డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్ సత్యనారాయణ, డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్ తిప్పేస్వామి , మరియు ఏ రవీంద్ర సూపర్ వైజర్ యం యల్ హెచ్ పి చంద్రకళ భాను ఏ యన్ యం మరియు ఆశలు పాల్గొన్నారు.

## తహాశీల్దారు చేతుల మీదుగా శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి గోడ పత్రికలు ఆవిష్కరణ



కూడేరు, ఫిబ్రవరి 13 (అనంత ప్రభ)
కూడేరు మండలం స్థానిక మండల కేంద్రంలోని తహశీల్దారు కార్యాలయం నందు గురువారం రోజున ఎమ్మార్వో చేతుల మీదుగా సంత శ్రీ సేవాలాల్ మహారాజ్ గారి జయంతి గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రజాబలం సంఘం వ్యవస్థాపకులు, అధ్యక్షులు ప్రజాబలం న్యూస్ చందు నాయక్ విడుదల చేయడం జరిగింది.

## వైసిపి నుండి బిజెపి లోకి మీనుగా ఎర్రి స్వామి



కూడేరు, ఫిబ్రవరి 13 (అనంత ప్రభ)
కూడేరు మండల ఉదిరిపికొండ గ్రామానికి చెందిన వైస్సార్సీపీ యువజన నాయకులు మరియు ఎమ్మార్పీఎస్ నాయకులు మినుగా ఎర్రిస్వామి బీజేపీ పార్టీ లోకి జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ ఆధ్వర్యంలో పార్టీలోకి చేరడం జరిగింది,

## రాష్ట్ర బడ్జెట్ పై చర్చిస్తున్న వ్యవసాయమంత్రి, ఆర్థికమంత్రి



ఉరవకొండ, ఫిబ్రవరి 13 (అనంత ప్రభ)
వచ్చే అసెంబ్లీ సమావేశాలలో 2025-26 బడ్జెట్ ను ప్రవేశపెడుతున్న సందర్భంగా గత 4రోజుల నుండి బడ్జెట్ పై పయ్యావుల కేశవ్, ఆయాశాఖ మంత్రులతో, అధికారులతో చర్చిస్తున్నారు. వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు అధికారులు పయ్యావుల కేశవ్ తో సమావేశం అయి నిధులు కేటాయింపులపై విస్తృత మంతనాలు జరిపారు. వ్యవసాయ శాఖకు ప్రాధాన్యతల వారిగా నిధులు విడుదల చేస్తాం అని, ఎన్నికల హామీలో ఇచ్చిన ప్రతిఒక్క హామిని అమలు చేయడం జరుగుతుందని తెలిపారు.

## శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి గోడపత్రికలను ఆవిష్కరణ



ఉరవకొండ, ఫిబ్రవరి 13 (అనంత ప్రభ)
కూడేరు మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో గురువారం ప్రజాబలం సంఘం ఆధ్వర్యంలో ప్రజాబలం చందు నాయక్, ఇంచార్జ్ తహసిల్దార్ మహబూబ్ బాషా చేతుల మీదుగా శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి గోడపత్రికలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ప్రజాబలం సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు ప్రజాబలం చందు నాయక్ మాట్లాడుతూ సేవాలాల్ మహారాజ్ జయంతి గోడపత్రికలను కూడేరు ఇంచార్జి తహసిల్దార్ చేతులమీదుగా విడుదల చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ సూర్యప్రతాప్ యాదవ్, రీ సర్వే డిప్యూటీ తహసిల్దార్ ప్రసాద్, వీఆర్వోలు, సర్వేర్లు పాల్గొన్నారు.

AP 4PG 14 02 2025 friday qxp_Layout 1 13-02-2025 09:52 PM Page 3













కాఫీ.. ఉదయాన్నే ఇది గొంతులో పడనిదే చాలా మందికి చాలా పనులు అవ్వవు. అంతలా దీనికి అడిక్ట్ అయిపోతారు. ఓ రకంగా ఇది స్ట్రెస్ బస్టర్ చాలా మందికి. దీనిని తాగడం వల్ల చాలా లాభాలు ఉన్నాయి. అయితే, ఏదైనా ఎప్పుడు, ఎలా, ఎంత తీసుకోవాలో అలానే చేయాలి. లేకపోతే రిజల్ట్స్ తేడా కొడతాయి. ఇప్పుడు ఈ సమ్మర్‌లో నార్మల్ కాఫీ కాకుండా, వెయిట్ తగ్గించే వెయిట్ లాస్ గురించి తెలుసుకుందాం.

కోల్డ్ కాఫీ..

ఈ కాఫీని కొద్ది మంది ఇష్టపడతారు. అయితే, సమ్మర్‌లో వేడిని తగ్గించి రిఫ్రెష్‌గా ఫీల్ అయ్యేందుకు కాఫీ లవర్స్ నార్మల్ కాఫీ బదులు దీనికి షిఫ్ట్ అవుతారు. దీనిని తాగడం వల్ల ఓ మైనస్ పాయింట్ ఏంటంటే.. ఇది క్యాలరీలను అమాంతం పెంచుతుంది. అయితే, అలా కాకుండా ఈ రుచిని ఆస్వాదిస్తూనే.. బరువు తగ్గాలంటే కొన్ని స్పెషల్ కాఫీల గురించి మీరు తెలుసుకోవాల్సిందే.

కోల్డ్ బ్రూయింగ్..

ఈ కాఫీ గింజలను గది ఉష్ణోగ్రత కంటే తక్కువగా ఉన్న నీటిలో 20 గంటల కంటే ఎక్కువసేపు ఉంచి తయారు చేస్తారు. దీనిని ఇంట్లోనే ఈజీగా ఎలా చేయాలంటే మీరు చేయాల్సిదిల్లా 1:12 నిష్పత్తితో రాత్రి నీటిలో కాఫీ గింజలను ఉంచి వాటిని మిక్సీ పట్టండి. దీనిని మీరు ఓ కేజి వరకూ చేసుకుని ఫ్రిజ్‌లో కూడా పెట్టుకోవచ్చు. దీనిని తీసుకుని కాఫీలా చేసుకుని పాలు లేకుండా. తీపి కోసం షుగర్, బెల్లం పొడి, తేనె వేసుకోవచ్చు. అయితే లేకుండా తాగితే బెటర్. ఒక వేళ తాగలేమనుకుంటే కాస్తా తక్కువ పరిమాణంలో షుగర్ ఆల్టర్నేటివ్స్ వేసి కొద్దిగా నిమ్మరసం వేసుకుని తాగండి. దీని వల్ల బరువు తగ్గుతారు.



దాల్చిన చెక్క కాఫీ..

దాల్చిన చెక్కలో ఎన్నో గుణాలు ఉన్నాయి. అవి బరువుని ఈజీగా తగ్గిస్తాయి. కప్పు బ్లాక్ కాఫీకి ఎస్ప్రెస్సో షాట్, చిటికెడు దాల్చిన చెక్క పొడి కలపండి. దీని వల్ల ఫ్యాట్‌ని కరిగించే కాఫీని తయారు చేసుకోవచ్చు. దీని వల్ల మెటబాలిజం పెరుగుతుంది. దాల్చిన చెక్కలోని యాంటీ ఆక్సిడెట్స్ కెఫిన్‌తో కలిసి బరువు తగ్గించడాన్ని స్పీడ్‌గా చేస్తుంది.



# వేసవిలో రాగి జావ తాగితే ఎనర్జీతో పాటు ఆరోగ్యం కూడా



వేసవికాలంలో త్వరగా నీరసించిపోతారు. ఎండలో కాసేపు అలా వెళ్లివచ్చారంటే ఎనర్జీ అంతా కోల్పోయి నీరసంగా మారిపోతారు. అలాగే ఎండాకాలంలో ఏమీ తినాలనిపించదు. ఎక్కువగా దాహం వేస్తూ ఉంటుంది. అలా అని ఏదీ తినకుండా ఉంటే త్వరగా నీరసించిపోతాం. ఎండాకాలంలో డీహైడ్రేషన్ కు గురికావడం, వడదెబ్బ బారిన పడటం ఎక్కువగా జరుగుతుంది. వేసవికాలంలో ఉదయం తీసుకునే ఆహారం రోజంతా హుషారుగా పని చేయడానికి కావాల్సిన శక్తిని అందించేలా ఉండాలి. అందుకే వేసవి కాలంలో రాగి జావ తాగాలని న్యూట్రిషనిస్టులు సూచిస్తుంటారు.దీని వల్ల తక్షణ శక్తి రావడంతో పాటు, రోగనిరోధక శక్తి మెరుగుపడటం, శరీరానికి కావాల్సిన పోషకాలను అందిస్తుంది.

కాల్షియం సమృద్ధిగా ఉంటుంది: నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్ స్టడీస్ ప్రకారం, ఇతర మిల్లెట్లు ధాన్యాలతో పోలిస్తే రాగుల్లో కాల్షియం ఎక్కువగా ఉంటుంది. పాలు కాకుండా కాల్షియం ఎక్కువగా ఉండేది రాగుల్లోనే. డయాబెటిస్ నియంత్రణలో సహాయపడుతుంది: గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉండటం వల్ల ఆకలి తక్కువగా వేస్తుంది. జీర్ణక్రియ వేగాన్ని మెయింటైన్ చేస్తుంది. రక్తంలో చక్కెర పరిధిని నియంత్రణలో ఉంచుంతుంది. రక్తహీనతతో పోరు: రాగుల్లో ఐరన్ పుష్కలంగా ఉంటుంది. రక్తహీనత ఉన్న వారు, తక్కువ హిమోగ్లోబిన్ స్థాయిలు ఉన్న వారికి రాగి జావ ఒక వరం లాంటిది. ఇందులోని ఐరన్ రక్తహీనతను తగ్గిస్తుంది.

బరువు తగ్గడంలో సహాయం: రాగుల్లో అధిక మొత్తంలో ఉండే డైటరీ ఫైబర్ పొట్టను ఎక్కువసేపు నిండుగా ఉంచుతుంది. దీని వల్ల ఆకలి తగ్గుతుంది. ఇలా బరువు తగ్గడానికి దారితీస్తుంది. చర్మం సంరక్షణ: రాగుల్లో ఉండే మెథియోనిన్, లైసిన్ వంటి కీలక అమైనో ఆమ్లాలు చర్మ కణజాలాన్ని కాపాడతాయి. చర్మం ముడతలు పడకుండా చూస్తాయి. శరీరాన్ని రిలాక్స్ చేస్తుంది: ఆందోళన, డిప్రెషన్, నిద్రలేమితో బాధపడుతున్న వారు క్రమం తప్పకుండా రాగులు తీసుకుంటే మంచి ఫలితం ఉంటుందని మెడ్ ఇండియా 2000లో నిర్వహించిన అధ్యయనం పేర్కొంది. గ్లూటెన్ ఉండదు: గోధుమలతో పోలిస్తే రాగులు చాలా సులభంగా జీర్ణమవుతాయి. ఇందులో గ్లూటెన్ ఉండదు. ఇది శరీరంలో మరింత ఆల్కలీన్ మీడియంను సృష్టిస్తుంది.

రాగి జావ తయారీ విధానం: లి రాగి పిండిని ముందుగా కొన్ని నీళ్లలో వేసి ఉండలు లేకుండా కలుపుకోవాలి. లి మరో గిన్నె తీసుకుని అందులో నీళ్లు పోసి స్టవ్ పై పెట్టుకోవాలి. లి నీళ్లు మరిగేటప్పుడు ముందుగా నీటిలో ఉండలు లేకుండా కలిపి పెట్టుకున్న రాగి పిండిని ఈ నీటిలో వేసుకోవాలి. లి తగినంత ఉప్పు, తగినంత మజ్జిగ వేసుకోవాలి. లి ఆ మిశ్రమం దగ్గరికి వచ్చేంత వరకు కలుపుతూ ఉండాలి. లి తర్వాత స్టవ్ పై నుండి దించి చల్లార్చుకోవాలి. లి కొత్తిమీర, పుదీనా వేసుకుంటే రాగి జావ సిద్ధమైనట్లే. లి కొద్దిగా కారంగా కావాలనుకుంటే కారం వేసుకుని రాగి జావను తాగొచ్చు.


# వడదెబ్బ తగిలిన వెంటనే చేయాల్సిన ప్రథమ చికిత్స ఇదే

అధిక వేడిని శరీరం తట్టుకోలేక వడదెబ్బ బారిన పడుతుంది. శరీరంలో ఎలక్ట్రోలైట్స్ తగ్గి, డీహైడ్రేషన్ బారిన పడడం వల్ల వడదెబ్బ కలుగుతుంది. బయట ఉష్ణోగ్రతలు పెరుగుతున్నప్పుడు శరీరం తనలోని వేడిని నియంత్రించుకోలేక విఫలమవుతుంది. అలాంటి సమయంలోనే వడదెబ్బలాంటి ప్రాణాపాయ పరిస్థితులు ఏర్పడతాయి. వెంటనే ప్రథమ చికిత్స చేస్తే వారిని ప్రాణాపాయ పరిస్థితి నుంచి కాపాడుకోవచ్చు.

వడదెబ్బ లక్షణాలు
వడదెబ్బ తగిలిన వెంటనే శరీర ఉష్ణోగ్రత పెరిగిపోతుంది. ఒక్కోసారి 104ఖీ ఫారెన్ హీట్ దాటుతుంది. అపస్మారక స్థితిలోకి చేరుకుంటారు. గుండె వేగంగా కొట్టుకోవడం, శ్వాస వేగంగా లేదా తక్కువగా తీసుకోవడ, రక్తపోటు పెరగడం లేదా తగ్గడం, చెమట పట్టకపోవడం, వికారం, వాంతులు కావడం, స్పృహ కోల్పోవడం వంటివన్నీ జరుగుతాయి. వడదెబ్బ తగిలిన వెంటనే ప్రాథమిక చికిత్సను అందిస్తే వారిని కాపాడుకోవచ్చు.

ప్రథమ చికిత్స ఇలా...
వడదెబ్బ తగిలిన రోగిని చల్లని నీటిలో ముంచిన వస్త్రంతో తుడవాలి. అలా శరీరం అంతా తుడుస్తూ ఉండడం వల్ల శరీర ఉష్ణోగ్రత తగ్గుతూ ఉంటుంది. శరీర ఉష్ణోగ్రత 101 డిగ్రీలు వచ్చే వరకు అలా చల్లని నీటితో వస్త్రంతో తుడుస్తూ ఉండాలి. చల్లని పానీయాలను అందించాలి. ఎటువంటి మందులు ఇవ్వకూడదు. గాలి తగిలేచోట ఉంచాలి. ఉప్పు కలిపిన మజ్జిగ లేదా గ్లూకోజ్ వాటర్ లో కాస్త ఉప్పు కలిపి తాగించడం మంచిది. ఓఆర్ఎస్ అందుబాటులో ఉంటే దాన్ని తాగిస్తే ఎంతో మేలు. ఈ పనులు చేస్తూనే మరోపక్క ఆసుపత్రికి తీసుకెళ్లే ఏర్పాట్లు కూడా చేయాలి. ఎందుకంటే కొంతమందిలో వడదెబ్బ తీవ్రంగా కొడితే ప్రాణానికే ప్రమాదం కావచ్చు.

ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి?
ఎండలు పెరిగిపోతున్న ఈ కాలంలో వడదెబ్బ కొట్టకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవడం మంచిది. బయట ఉష్ణోగ్రత అధికంగా ఉన్న సమయంలో ఎక్కువసేపు ఎండకు గురవ్వకపోవడమే మంచిది. బయటికి వెళ్లే ముందు చల్లని పానీ-యాలు తాగి వెళ్లాలి. కాఫీ, టీలకు దూరంగా ఉండాలి. మద్యాన్ని పూర్తిగా మానేయాలి. లేత రంగులో ఉండే వస్త్రాలు ధరించాలి. అవి వదులుగా ఉండేలా చూసుకోవాలి. ఎండలో బయటికి వెళ్లినప్పుడు వాటర్ బాటిల్ దగ్గర ఉంచుకోవడం అన్ని విధాలా మంచిది.



ఎండలు పెరుగుతున్నప్పటినుంచి రోజూ మజ్జిగ తాగడం అలవాటు చేసుకోవాలి. వడదెబ్బను తట్టుకునే శక్తిని పానీయాలు అందిస్తాయి. చల్లని పానీయాలు, మజ్జిగ తాగడం వల్ల శరీరంలో ఎలక్ట్రోలైట్స్ పడిపోకుండా ఉంటాయి. వేసవిలో ఆహారపు అలవాట్లను కూడా మార్చుకోవడం మంచిది. దాహాన్ని పెంచేసే మాంసాహారాన్ని, మసాలా నిండిన ఫుడ్‌కు, స్పైసీ ఫుడ్‌కు దూరంగా ఉండటం మంచిది.

# డస్ట్ అలర్జీ ఉందా.. ఇంటిని ఇలా క్లీన్ చేయండి..

అలర్జీ.. చాలా సమస్యలకి ఈ చిన్న సమస్య కారణం. దీని వల్ల ఎన్నో ఇబ్బందులు ఎదురవుతాయి. ఇంట్లోని చిన్న దుమ్ము వల్ల ఈ సమస్య ఎక్కువగా వస్తుంది. అలాంటప్పుడు ప్రతి మూలని చక్కగా క్లీన్ చేయడం అనేది చాలా ముఖ్యం. కానీ, మనం అలా చేయలేం. ఎలా క్లీన్ చేయాలో తెలియదు. అలాంటివారికి ఓ అవగాహన కోసమే ఈ టిప్స్.

**ఇంట్లోని క్రిములే కారణం..**

ఆస్తమా, ఇతర బ్రీథింగ్ ప్రాబ్లమ్స్ రావడానికి ఇంట్లోని దుమ్ము కారకాలు ముఖ్య కారణం. వీటిని తొలగిస్తే చాలా వరకూ సమస్యలు దూరమవుతాయి. అందుకే ఎప్పటికప్పుడు ఇంటిని క్లీన్ చేస్తుండాలి. ఎంత క్లీన్ చేసినా, చేసే టైమ్‌లో, చేశాక కూడా కొన్ని క్రిముల వల్ల చాలా సమస్యలు వస్తాయి. అలాంటి వారు కొన్ని టిప్స్ పాటించడం మంచిది.

**మాస్క్..**

ఇల్లు క్లీన్ చేసేటప్పుడు మాస్క్ వాడాలి. ముఖ్యంగా అలర్జీ వంటి సమస్యలు ఉన్నవారు డిస్పోజబుల్, ఉతికిన మాస్క్‌లను వాడండి. ఇవి కూడా స్కిన్ ఫ్రెండ్లీగా ఉండాలి. చర్మానికి ఇబ్బంది పెట్టకుండాలి. కాటన్ మాస్క్‌లు వాడండి.

**క్లీన్ చేశాక..**

చాలా మంది మైక్రోఫైబర్ క్లాత్స్, కాటన్ టవల్స్‌తో ఇంటిని క్లీన్ చేస్తుంటారు. వీటితో క్లీన్ చేశాక చక్కగా వాటిని నీటితో ఉతకడం మంచిది. మాప్స్ హెడ్స్ క్లీన్ చేయాలి. ఎప్పటికప్పుడు మాప్ హెడ్స్ క్లీన్ చేయడం మంచిది.

**డిస్పోజబుల్ మంచివి..**

సింథటిక్ డస్టింగ్ వైప్స్ వంటి వాటికి దుమ్ము త్వరగా ఆకర్షిస్తాయి. అందుకే వీటిని వాడాక మళ్ళీ వాడకపోవడమే మంచిది. ఇవి తక్కువ ధరకే లభించడమే కాకుండా క్రిములని కూడా



దూరం చేస్తాయి. కాబట్టి వీటిని వాడడం చాలా మంచిది.

**క్లీనర్స్..**

చాలా మంది క్లీనింగ్ కోసం డిటర్జెంట్స్, స్టెయిన్ రిమూవల్ ప్రోడక్ట్స్ తీసుకుంటారు. అయితే, వాటిని వాడే ముందు లేబుల్స్ చేయడం మంచిది. ఇవి కూడా సువాసన లేనివి ప్లేన్‌వి తీసుకోవడం మంచిది. వైట్ వెనిగర్, బేకింగ్ సోడాతో కూడా క్లీన్ చేయొచ్చు. వీటిలో చక్కగా నిమ్మరసం కలిపి క్లీన్ చేయండి.

**వారానికి ఓసారి దుప్పట్లు..**

చాలా మంది పడక బట్టల్ని అంతగా పట్టించుకోరు. కానీ, ఎక్కువగా అలర్జీ కారక క్రిములు వీటిపైనే ఉంటాయి. కాబట్టి, వీటిని కచ్చితంగా వారానికి ఓసారైనా క్లీన్ చేయాలి. క్లీన్ చేశాక కచ్చితంగా ఎండలో ఆరబెట్టాలి.

# కళ్లు బాగా కనిపించాలంటే.. ఇవి కచ్చితంగా తినాలి..!



మన శరీరంలోని జ్ఞానేంద్రియాల్లో అతి ముఖ్యమైనవి కళ్లు. కళ్లు సరిగ్గా పనిచేయకపోతే.. ఏ పని సరిగ్గా చేయలేం. చదవడానికి, రాయడానికి, సాధారణ పనులు చేయడానికీ కష్టంగా మారుతుంది. ప్రస్తుతం ఉన్న వాతావరణ పరిస్థితులు, కాలుష్యం, ఆహారపు అలవాట్లు, లైఫ్‌స్టైల్, మొబైల్ ఫోన్ల వాడకం కారణంగా.. దృష్టి సమస్యలతో భాదపడేవారి సంఖ్య రోజు-రోజుకూ ఎక్కువవుతోంది. దృష్టి సమస్యలతో బాధపడేవారు, కంటి చూపును రక్షించుకోవాలనుకునేవారు.. వారి డైట్ ఏ పోషకాలు చేర్చుకోవాలో ఈ స్టోరీలో చూద్దాం

లుటిన్, జియాక్సంతిన్..

లుటిన్, జియాక్సంతిన్ మన కంటిలో ఉండే.. కెరోటినాయిడ్లు. ఇవి సూర్యరశ్మి నుంచి కంటిని రక్షిస్తాయి. ఇవి లైట్ ఫిల్టర్‌గా పనిచేస్తాయి, యూవీ కిరణాల వల్ల కంటి కణజాలాలు దెబ్బతినకుండా కాపాడతాయి. అరోగ్యకరమైన కంటి కణాలకు హాని చేసే ఫ్రీ రాడికల్స్, అన్‌స్టేబుల్ మాలిక్యూల్స్ నుంచి జియాక్సంతిన్ రక్షిస్తుంది. లుటిన్ జియాక్సంతిన్ పొందడానికి.. మీ డైట్‌లో ముదరు ఆకుపచ్చ కూరలు, గుడ్లు, పసుపు, ఆరెంజ్ రంగు పండ్లు, బ్రోకలీ, మొక్కజొన్న, బఠానీ, కాలే వంటి ఆహార పదార్థాలు తీసుకోండి.
విటమిన్ సి ని ఆస్కార్బిక్ యాసిడ్ అని కూడా అంటారు. విటమిన్ సి ఆక్సిజన్ తీసుకోవడం, కంటి లోపల ఆక్సిజన్ తక్కువ స్థాయిని నిర్వహించడంలో కీలక పాత్ర పోషిస్తుంది. లెన్స్, విట్రస్‌లో ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గించడానికి, కంటి శుక్లాలం ప్రమాదాన్ని తగ్గించడానికి విటమిన్ సి సహాయపడుతుంది. విటిమిన్ సి అధికంగా ఉండే... కివి, క్యాప్సికమ్, టమాటా, బ్రోకలీ, పాలకూర, జామ కాయ, సిట్రస్ పండ్లు, ద్రాక్ష పండ్లు మీ ఆహారంలో చేర్చుకోండి.

AP 4PG 14 02 2025 friday qxp_Layout 1 13-02-2025 09:52 PM Page 4



## 'స్టార్ హీరోకు మనవరాలిగా చేశా.. ఇప్పుడు హీరోయిన్‌గానా?' స్టార్ బ్యూటీకి




వెండితెర మీద రారాణిగా వెలిగిపోయిన హీరోయిన్లలో శ్రీదేవీ ఒకరు. అందం, అభినయంతో ఆమె ఎంతో మందిని అభిమానులుగా మార్చేసుకొన్నారు. తెలుగు మాత్రమే కాకుండా దక్షిణాదితోపాటు ఉత్తరాదిలో కూడా స్టార్ హీరోయిన్‌గా మారిపోయారు. హిందీ, తమిళం, తెలుగులో ఆమె నటించిన సినిమాలు సంచలన విజయాలు సాధించాయి. అయితే గతంలో మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో శ్రీదేవీ మాట్లాడుతూ.. రాఘవేంద్రరావుతో ఉన్న అనుబంధాన్ని చెప్పుకొన్నారు. ఆమె చెప్పిన మాటలు మీరే చూడండి..

దర్శకుడు రాఘవేంద్రరావు డైరెక్షన్‌లో పనిచేయడం గ్రేట్ ఎక్స్‌పీరియెన్స్. ఆయన సినిమాలో పనిచేసిన ప్రతీ హీరోయిన్ ఒక డ్రీమ్ గర్ల్ అవుతుంది. మేము చేసిన ప్రతీ సినిమా హిట్.. ప్రతీ పాట హిట్. నేను రాఘవేంద్రరావు కలిసి పనిచేసిన మొదటి సినిమా పదహారేళ్ల వయసు అని తన గత అనుభవాలను శ్రీదేవీ గుర్తు చేసుకొన్నారు.

ఒక రోజు రాఘవేంద్రరావు నా వద్దకు వచ్చారు. ఆయనతో మాట్లాడుతూ.. మీకు ఓ షాకింగ్ న్యూస్ ఇవ్వబోతున్నానని చెప్పాడు. నువ్వు నేను కలిసి మళ్లీ వర్క్ చేయబోతున్నాం అని చెప్పారు. దాంతో అది షాకింగ్ న్యూస్ ఎలా అవుతుంది? మంచి న్యూస్ కదా అని ఆయనను ప్రశ్నించాను. దాంతో లేదు లేదు నువ్వ ఓ పెద్ద హీరోతో కలిసి నటిస్తున్నావు అని చెప్పారు.

అయితే రాఘవేంద్రరావు పెద్ద హీరో అని చెప్పగానే.. నాలో ఆసక్తి పెరిగింది. వెంటనే ఆ పెద్ద హీరో ఎవరో చెప్పండి అని అన్నాను. అయితే కాసేపటికి ఆయన ఎవరో కాదు.. ఎన్టీ రామారావు గారు. ఆయనతో నీవు నటించబోతున్నావని చెప్పారు. దాంతో నేను నిజంగానే షాక్ గురయ్యాను అని శ్రీదేవి చెప్పారు.

అయితే ఎన్టీ రామారావు పక్కన హీరోయిన్‌గా అని చెప్పగానే.. సార్ నేను.. ఇంతకు ముందు నేను ఆయన పక్కన నేను మనవరాలిగా నటించాను. నేను ఎలా హీరోయిన్‌గా చేయగలగుతాను అని అడిగాను. దాంతో మీరు భయపడొద్దు.. నేను ఉన్నాను కదా.. ఎన్టీఆర్‌తో కూడా చెప్పాను. ఆయన కూడా ఒప్పుకొన్నారు. నేను చాలా సంతోషంలో మునిగిపోయాను అని శ్రీదేవీ చెప్పారు. గతంలో ఆమె ఓ ఇంటర్వ్యూలో చెప్పిన వీడియో వైరల్ అవుతున్నది.

గతంలో శ్రీదేవీ, ఎన్టీఆర్ కలిసి నటించిన సినిమాలు బాక్సాఫీస్ వద్ద ఘన విజయం సాధించాయి. ఈ సినిమాలు భారీ కలెక్షన్లు వసూలు చేయడంతో సూపర్ హిట్ అందుకొన్నాయి. వారిద్దరి జోడి క్రేజీగా మారింది. వారు నటించిన సినిమాల్లో వారి పాత్రల మధ్య ఉండే కెమిస్ట్రీ అభిమానులను అలరించింది. వారిద్దరి కలిసి నటించిన సినిమాల్లోని పాటలు అన్ని వర్గాలను ఆకట్టుకొన్నాయి.




## చిరంజీవికి అలా.. బాలయ్యకు ఇలానా? అల్లు అరవింద్‌నే అడగండి..



మెగా ఫ్యామిలీ, అల్లు కుటుంబానికి మధ్య విభేదాలు తారాస్థాయికి చేరుకొన్నాయనే విషయాల గురించి మీడియాలో ఎక్కువగా చర్చ జరుగుతున్నది. ఈ రెండు కుటుంబాలు నర్మగర్భంగా మాట్లాడే తీరు ఆ వివాదాస్పద అంశానికి బలం చేకూరేలా కనిపిస్తుంటుంది. అయితే సాధారణ ప్రజలకు ఆ కుటుంబాల మధ్య గతంలో ఉన్న సఖ్యత, బంధాలు లేవనే అపోహ మాత్రం ఏర్పడింది. అయితే ఈ విషయాలపై రెండు కుటుంబాలకు ఆప్తుడైన తండేల్ నిర్మాత బన్నీ వాసు వెల్లడించిన వివరాల్లోకి వెళితే..


ఇటీవల కాలంలో అల్లు ఫ్యామిలీకి నందమూరి బాలకృష్ణ అత్యంత చేర- వైనట్టు బయట వాళ్లకే కాకుండా సినిమా వర్గాలకు అనిపిస్తుంది. అయితే ఈ క్రమంలో బాలయ్యకు పద్మభూషణ్ అవార్డు రావడంపై అన్ని వర్గాల నుంచి స్పందన వ్యక్తమైంది. అయితే సినీ పరిశ్రమ ఈ సందర్భాన్ని పు- రస్కరించుకొని భారీ సమావేశాన్ని ఏర్పాటు చేసి.. ఆయనకు సన్మానం చేయాలనే ఆలోచనలో సినిమా పరిశ్రమ ఉందనే వార్త ఫిలిం నగర్‌లో చక్కర్లు కొడుతున్నది.

అయితే బన్నీ వాసును ఈ విషయంపై మెగాస్టార్ చిరంజీవికి పద్మభూషణ్ వస్తే ఎలాంటి సన్మానం చేయలేదు. మెగా హీరోలు, మెగా కుటుంబం పెద్దది అనే ఫీలింగ్ ఇండస్ట్రీలో ఉంది. ఆ సన్మాన కార్యక్రమాన్ని ఎందుకు నిర్వహించలేదని మీడియా అడిగిన ఓ ప్రశ్నకు ఆయన సరైన రీతిలో స్పందించారు.

పద్మ భూషణ్ అవార్డు అందుకొన్నందుకు చిరంజీవికి సన్మానం చేయకపోవడం.. బాలకృష్ణకు చేయాలనే ప్లాన్ చేయడం లాంటి విషయాలను అరవింద్ గారి లాంటి పెద్ద వాళ్లను అడిగితే బాగుంటుంది. అది చాలా పెద్ద విషయం. నా వయసుకు, నా స్థాయికి మాట్లాడే విషయం కాదు. అరవింద్ గారినే అడిగితే మంచింది. ఈ పరిస్థితుల్లో నేను ఏం మాట్లాడినా బాగుండదు. ఆ విషయం గురించి నేను మాట్లాడితే కరెక్ట్ కాదు అంటూ బన్నీ వాసు తప్పించుకొన్నారు.

నంద్యాల వివాదం తర్వాత నాకు, పవన్ కల్యాణ్‌కు మధ్య గ్యాప్ వచ్చిందనే విషయం సరికాదు. అందులో వాస్తవం లేదు. పవన్ కల్యాణ్ మెచ్యురిటీ లెవెల్స్ వేరేగా ఉంటాయి. ఆయన ఇలాంటి విషయాలను మనసులో పెట్టుకోని చూడరు. ఎవరు ఏం చేస్తున్నారు? ఎవరు ఎలాంటి వారు? అనేది ఆయనకు ఫుల్లుగా క్లారిటీ ఉంది. నా విషయంలో ఆయన బన్నీతో కలిపి చూడరు.పార్టీకి ఏం చేస్తున్నాను? పార్టీ కోసం ఎలా ఉ ంటున్నారనేది ఆయన చూస్తారు అని బన్నీ వాసు వివరణ ఇచ్చారు.

## రాజమౌళి ఆఫర్‌ను రిజెక్ట్ చేసిన స్టార్ హీరోయిన్.. ఆ సినిమాకు గ్రీన్ సిగ్నల్ ఇస్తే కెరీర్ మరోలా

దర్శక ధీరుడు ఎస్. ఎస్. రాజమౌళి తెలుగు సినిమా ఖ్యాతిని ప్రపంచవ్యాప్తం చేసిన ఘనుడు. ఒకప్పుడు తెలుగు సినిమాలు కేవలం సౌత్ వరకే పరిమితం అయ్యేవి. కానీ, రాజమౌళి ఎంట్రీతో తెలుగు సినిమా ఖ్యాతి ఏకంగా పాన్ వరల్డ్ వరకు చేరింది. రాజమౌళి డిక్షనరీలో 'ఫెయిల్యూర్' అనే పదమే లేదంటే అతిశయోక్తి కాదు. ఆయన డైరెక్షన్ లో ఒక్క సినిమాలోనైనా నటించాలని, స్టార్ హీరోయిన్ హీరోలు సైతం సంవత్సరాలకు అది వెయిట్ చేస్తూ ఉంటారు. అలాంటి దర్శక ధీరుడు రాజమౌళి ఒక క్రేజీ ఆఫర్ ఇస్తే .. ఓ స్టార్ హీరోయిన్ ఆఫర్ ను తిరస్కరించిందట. ఇంతకీ ఆ హీరోయిన్ ఎవరు? ఆఫర్లు రిజెక్ట్ చేయడానికి గల కారణం ఏంటి?

దర్శక ధీరుడు రాజమౌళి.. ఆయన గురించి ఎంత చెప్పినా ఎంత మాట్లాడినా తక్కువే. ఆయన తెలుగు చలనచిత్ర ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేశారు. ఆయన స్టార్ హీరోలనే కాకుండా కమెడియన్లను, చివరికి 'ఈగ 'లాంటి యానిమేషన్ పాత్రలతో కూడా సక్సెస్ అందుకోగల ఘనుడు రాజమౌళి. ఆయన కెరీర్ వరుస హిట్లతో కొనసాగుతోంది. ఆయన దరక్షకత్వం వహించిన ఒక్క సినిమాలోనైనా నటించారని స్టార్ హీరోలు సైతం సంవత్సరాలకు వేచి ఉంటారు. ఆయనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు సాధించారు. తన కెరీర్లో ఇప్పటివరకు ఫెయిల్యూర్ ఎరగని దర్శకుడుగా రికార్డు క్రియేట్ చేశారు.

ఆయన రాజమౌళి దర్శకత్వంలో తెరకెక్కిన మగధీర, బాహుబలి 1, బాహుబలి 2 సినిమాలు ఇలాంటి రికార్డులను క్రియేట్ చేశాయో ప్రత్యేకంగా చెప్పవలసిన అవసరం లేదు. బాక్సాఫీస్ వద్ద ఆయన సినిమాలు కలెక్షన్ల సునామీని సృష్టించి నయా రికార్డులను క్రియేట్ చేశాయనడంతో ఎలాంటి అతిశయోక్తి లేదు. అలాంటి క్రేజీ అండ్ సక్సెస్ఫుల్ డైరెక్టర్ రాజమౌళి ఆఫర్ ఇస్తే ఓ స్టార్ హీరోయిన్ రిజెక్ట్ చేసిందట. ఆ హీరోయిన్ ఎవరో కాదు టాలీవుడ్ స్టార్ హీరోయిన్ త్రిష. దక్షిణాది సినిమాలలో నటించిన ఈ అమ్మడు.. జక్కన్న ఆపరిస్తే రిజెక్ట్ చేసిందట.

వివరాల్లోకి వెళితే రాజమౌళి 2009లో మగధీర సినిమాతో ఫుల్ ఫామ్ లోకి వచ్చారు. అనంతరం 2010లో కమెడియన్ సునీల్ ను హీరోగా పెట్టి మర్యాద రామన్న అనే సినిమాను తెరకెక్కించారు. అయితే ఈ సినిమాలో హీరోయిన్గా ముందుగా స్టార్ హీరోయిన్ త్రిష ను హీరోయిన్ సెలెక్ట్ చేశారంట. ఆమని ఊహించుకొని కథను డిజైన్ చేయించారంట. కానీ జక్కన్న ఇచ్చిన ఆ క్రేజీ ఆఫర్ ను నటి త్రిష తిరస్కరించిందట. వాస్తవానికి ఆ ఆ సమయంలో త్రిష సౌత్ ఇండస్ట్రీలో స్టార్ హీరోయిన్గా రాణిస్తుంది. ఆ సమయంలో తాను కమెడియన్ పక్కన హీరోయిన్ గా నటిస్తే.. తన కెరీర్ కు అలాగే తన ఇమేజ్ డ్యామేజ్ అవుతుందని భావించిందట. ఈ మేరకు రాజమౌళి సినిమాను రిజెక్ట్ చేసిందట. దీంతో త్రిష ప్లేస్ లో సలోని హీరోయిన్ గా తీసుకున్నట్లు సమాచారం.

## ఛావా ఫస్ట్ రివ్యూ.. రష్మిక మందన్న ఫెర్ఫార్మెన్స్ ఎలా ఉందంటే?

నేషనల్ క్రష్ రష్మిక మందన్న, మోస్ట్ టాలెంటెడ్ హీరో వికీ కౌశల్ జంటగా రూపొందిన చిత్రం ఛావా. మరాఠా కింగ్ చత్రపతి సంభాజీ మహారాజ్ జీవితంలో జరిగిన కీలక సంఘటనల ఆధారంగా రూపొంది ఈ సినిమాకు లక్ష్మణ్ ఉటేకర్ దర్శకత్వం వహించారు. ఈ సినిమా ఫిబ్రవరి 14వ తేదీన ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానున్నది. ఈ క్రమంలో ఈ సినిమాపై ప్రముఖ క్రిటిక్ తనదైన శైలిలో రివ్యూ అందించారు. ఈ సినిమాపై సినీ విమర్శకుడు విశ్లేషణ ఏందనే వివరాల్లోకి వెళితే..

ఛావా సినిమా విషయానికి వస్తే.. శివాజీ సాంత్ రచించిన మరాఠీ నవల ఛావా ఆధారంగా తెరకెక్కింది. ఈ సినిమాను దినేష్ విజన్ నిర్మాణ సారథ్యంలో మడోక్ ఫిల్మ్ బ్యానర్‌పై నిర్మించారు. ఈ మూవీకి ప్రముఖ మ్యూజిక్ డైరెక్టర్ ఏఆర్ రెహ్మాన్ సంగీతం అందిస్తున్నారు. ఈ చిత్రంలో ఛత్రపతి సంభాజీ మహారాజ్‌గా వికీ కౌశల్, మహరాణి యేసుభాయ్‌గా రష్మిక మందన్న, ఔరంగజేబ్‌గా అక్షయ్ కుమార్,అశుతోష్ రాణా, దివ్య దత్తా, డయాన పెంటీ తదితరులు నటిస్తున్నారు.

చారిత్రాత్మక నేపథ్యంగా రూపొందిన ఛావా సినిమాను అత్యంత భారీగా నిర్మించారు. భారీ సెట్స్, పురాతన కాలం క్యాస్ట్యూమ్స్‌ను డిజైన్ చేశారు. అలాగే టాప్ యాక్టర్లు, టెక్నిషియన్స్ పనిచేశారు. అలాగే దేశవ్యాప్తంగా ఈ సినిమాను క్రేజీగా ప్రమోట్ చేశారు. దాంతో ఈ సినిమా బడ్జెట్ భారీగా పెరిగిపోయింది. ఈ సినిమాను సుమారుగా 130 కోట్ల రూపాయలతో నిర్మించినట్టు ట్రేడ్ వర్గాలు వెల్లడించాయి.

ఛావా చిత్రాన్ని దుబాయ్‌కు చెందిన క్రిటిక్ ఉమేర్ సంధూ సెన్సార్ ప్రీమియర్‌ను చూసి తన రివ్యూను అందించారు. రష్మిక నటించిన ఈ సినిమా యావరేజ్‌గా కూడా లేదు అని షాకింగ్ కామెంట్ చేశాడు. ఈ మూవీ చాలా లౌడ్‌గా, ఇరిటేటింగ్‌గా ఉంది అని కామెంట్ చేశాడు. ఇంకా ఈ సినిమా అంతగా ఆకట్టుకొనేలా ఉండదనే విధంగా ట్వీట్లు చేస్తున్నాడు.

ఛావా సినిమాలో వికీ కౌశల్ పెర్ఫార్మెన్స్ డిజాస్టర్. రాజుల వేషంతో బాగా కనిపించడం లేదు. రష్మిక మందన్న ఈ సినిమాకు స్పెషల్ ఎట్రాక్షన్. హిస్టారికల్ స్క్రిప్టులో బూతులు కూడా ఎక్కువగానే ఉన్నాయి. చరిత్రను వక్రీకరించి సినిమాను రూపొందించారు. ఓవరాల్‌గా ఈ సినిమా యావరేజ్‌గా కూడా లేదు. వీఎఫ్ఎక్స్ వర్క్ నాసిరకంగా ఉంది అంటూ ఉమేర్ సంధూ తనదైన శైలిలో తన రివ్యూను పోస్టు చేశారు.

అయితే ఉమేర్ సంధూ ఇచ్చే రివ్యూలు అంచనాలకు దూరంగా ఉంటాయి. ఎక్కువగా కొందరిని టార్గెట్ చేసి రివ్యూ ఇస్తారనే వాదన సోషల్ మీడియాలో ఉంది. ఈ క్రమంలో ఛావాపై ఆయన ఇచ్చిన రివ్యూను జాగ్రత్తగా పరిశీలస్తున్నారు. ఈ మూవీ ఎలా ఉంటుందనేది సినిమా రిలీజ్ తర్వాతే తెలుస్తుంది. థియేట్రికల్ ఎక్స్‌పీరియెన్స్ ఉన్న సినిమా అనే ఫీలింగ్‌ను ట్రైలర్లు, ప్రమోషనల్ కాంటెంట్ ద్వారా స్పష్టమైంది.




PRINTED, PUBLISHED & and OWNED by T VIJAYANAND, And PRINTED at M/S JBN PUBLICATIONS, # 2/381-A - RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. Published at M/S JBN PUBLICATIONS, # 2/381-A, RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. PIN - 515411. Editor T VIJAYANAND, RNI NO: APTEL/2015/72694. Cell : 8886090199. E-mail ID : ananthaprabha@gmail.com